# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 18. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 28. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 30. | **ఘోష** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 31. | **తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **బై...బై... పోలోనియా!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 33. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 34. | **సైన్సు నడిచిన బాట** *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 35. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 36. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **శ్రీసుభా కథలు** | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 41. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | **దాసరి సుబ్రహ్మణ్యం రచనల సెట్ :** | | | | |
| | **- దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | | | |
| | **- అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 390-00 | రు. 360-00 |
| | **- మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| 43. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 60-00 |
| 44. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 10
సంచిక : 12
మార్చి : 2011

220

పేజీలు : 100
వెల :
` 25/-

ముఖచిత్రం : ఫిబ్రవరి 24, 2011

చిరునామా : 1-9-286/2/P ; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

**సంపాదకీయం.....** 5

**ప్రత్యేకరచన :** అమ్మ మాట వినకపోతే.....
- ముళ్లపూడి వెంకటరమణ 21

## కథలు

కథాపీఠం కథ :: పెరటి చెట్టు
- సలీం 28

పెద్దకథ :: స్నేహబాంధవి
- ఆర్. శ్రీనివాస్ 34

క్యాచ్ - 22
- ఎలక్ట్రాన్ 67

కథాప్రహేళిక కథ ::
ఏ దారి సంచరింతురా?
- 'శివాని' 77

## శీర్షికలు

ఉత్తరరచన 6-7

పజిలింగ్ పజిల్ – 220
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 45

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర
- కవనశర్మ & సత్యశారద 22

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 53

అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.......
- వాసిరెడ్డి నారాయణరావు 74

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 89

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో .....**

కథాగతం :: నౌకరి : బేనజీర్ :::: పెద్దకథ :: సుపారి : ఎలక్ట్రాన్

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

'శ్రీరాములవారికి సినిమా చేసిపెట్టాలని
ఆరుద్రగారు అర్జంటుగా పిలిస్తే
అడా విడిగా అమరావతి వెళ్లారు.......'

**220**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!




ముళ్లపూడి వెంకటరమణగారు మరణించారని తెలిసి విచారముతో వ్రాస్తున్న కబుర్లు.

ఆయనతో నేను చాలాసార్లు ‘నాకు మీమీద భక్తి ఏకలవ్యుడికి ద్రోణాచార్యుల మీది భక్తి కంటే ఒక బొటకన వేలుడు ఎక్కువ. అతనికి ఒకటుంటే నాకు రెండు ఉన్నాయి’ అనే వాడిని.

ఆయన హాస్య రచయితలకి దీపధారి – అంటే మార్గదర్శి!

ఆయన శిష్యులలో మొదటి వాడిని నేనేనేమో!

తరవాత లేళ్లపల్లి శ్రీపాద వెంకట చలం, మోపిదేవి దుర్గాప్రసాద్ లాంటి శిష్యులు ఇంకా ఉన్నారు. కానీ అది వాళ్ళే చెప్తే బావుంటుంది.

‘ఆంధ్ర సచిత్ర వారపత్రిక’ని ఆయన రాతల కోసం చదివేవాడిని.

‘జ్యోతి’ మాసపత్రికని ఆయన బాపుతో కలిసి నిలబెట్టారు.

ఆయన మీద ‘కథకులు–కథన రీతులు’ అన్న పుస్తకములో నేను వ్యాసం వ్రాసినందుకు ఆయన్ని అగ్రహారాలు అడగలేదు కాని అనుగ్రహం కోరాను. తరవాత తను, బాపుగారు తీసే రామాయణములో ముసలి రాముడి పాత్ర ఇస్తానని వాగ్దానం చేసారు.

సెప్టెంబర్‌లో ఆయనని కలిసినప్పుడు ఆయనకి ఆయన చేసిన వాగ్దానము మర్చిపోరులే అన్న ధీమాతో గుర్తుచెయ్యలేదు. ఆయన ఆ మాట చెల్లించుకోక కాలం చెల్లగొట్టేసుకున్నారు.

ఆయన తెలుగు వాళ్లకి ఇంకా ఎంతో వ్రాయాల్సినవి బాకీ పడి ....... పోయారు. అయ్యా ముళ్లపూడిగారూ! మళ్లీ జన్మ మీకు ఉండకూడదని కోరుకుంటూనే ఉంటే మాత్రం మళ్లీ తెలుగు తల్లి కడుపు పండి హాస్యాన్ని కంటుందని నా నమ్మకం!

*– కవనశర్మ (బెంగుళూరు)*

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2011 Signature of the Publisher.

**Yaddanapudi Sulochana Rani**
Writer
6-3-903/4/A, Somajiguda, Hyderabad -82, Andhara Pradesh. E-mail: sulochana_ry@yahoo.co.in

Date : 4/2/2011
Place : HYDERABAD

శ్రీ సాయిగారికి,

నమస్తే. ఈ నెల మీరు పంపిన రచన మాస పత్రిక చూసాను. ఎందుకో మీరు ప్రచురించిన జ్యోతి మాస పత్రిక వివరాలు నాకు ఎంతో ఆనందం కలిగించాయి.

శ్రీ చలసాని - వాళ్ళగార్లతో, శ్రీ బాపు - రమణ - రాఘవయ్యగారు - రామకృష్ణ రావుగారు, ప్రతిభలు పక్క సుల్తాన్ షాపు, అప్పటి వైభవం, సెక్రటరీ నా ప్రత్యేక తొలి నవల. ప్రారంభమయినాక, నా జీవితం ఆ వివరాలు నిజంగా నాకు ఒక మధుర స్మృతిగా మిగిలాయి.

దాక్షిణి (నాలుగునెలలు) 48 సంవత్సరం నా నిజ స్వరూపం నన్ను నాకు చూపుతున్నట్టు ఆనందం కలిగింది. ఎందుకు - మీరన్నట్టు నా సాహితీ సంబంధ ప్రయాణంలో 'సెక్రటరీ' నాకు ముఖ్యమైనది! నేను - నా పాఠకులు - నా పబ్లిషర్స్ - మేం ఒక త్రివేణీ సంగమం. పాఠకుల మనసుల్లో నాపట్ల నిరంతరం ఉంచిన అభిమానం - ఆదరణ - ఇవన్నీ ఆశీర్వాదాలు నన్ను నిరంతరం ముంచెత్తినాయి. నన్ను పరవశింపచేసాయి. ఇదికేవలం ఆ భగవంతుని ఆశీస్సు అని నమ్మకం నాకు కలగచేసాయి.

అనుకుంటూ, నా హృదయాన్ని ఇంత ఆనంద తరంగాలతో ముంచెత్తినందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

సెలవ్
యద్దనపూడి సులోచనారాణి

# అమ్మమాట వినకపోతే—

[ముళ్లపూడి వెంకటరమణ]

ప్రత్యేక రచన

నేనూ, మా అన్నా ఉండేవాళ్లం మా యింటికల్లా పిల్లలం. మా యింటికెవరేనా పిల్లలొస్తే మాకెంతో సంతోషంగా వుండేది. ఎవరు లేనప్పుడు, మేం చదవనప్పుడూ మేమిద్దరం ఆడుకునే వాళ్ళం.

ఇలా ఉంటూండేటే—మా యింటికి చుట్టాలొచ్చారు. వాళ్ళతో వాళ్ళ పిల్లలు ముగ్గురు వచ్చారు—సూర్యం, భాస్కరం, నారాయణ. మాకు లేక లేక నేస్తాలు దొరకడం మూలాన్నీ మా నాన్నగారు ఇంట్లోలేని మూలాన్నీ ఆ వేళ మధ్యాహ్నంఅంతా ఆటలాడేం. ఆ వేళ పౌర్ణమి రాత్రి వెన్నెల్లో దొంగాటాడుదాం అని పెంద్రాళే అందరం అన్నాలు తినేశాం. మా అన్నావాళ్ళు అప్పుడే మా యింటిముందర సిద్ధంగా కూర్చున్నారు. నేను కూడా వెళ్లిపోతూంటే, మాఅమ్మ అంది. "నాయనా! పొద్దున్నుంచి పుస్తకం ముట్టుకోలేదు కదా! యిప్పుడేనా చదవరాదూ! రాత్రిళ్లు ఆటలేమిటి? పురుగూ పుట్రాను" అంది. నేనన్నానూ, "అమ్మా! పొద్దున్నేకదే పుస్తకాలపెట్టి వద్దేనూ! పుస్తకం ముట్టుకోలేదంటావేం?" అని అమ్మ ఒద్దంటున్నాకూడా పెరట్లోకి పారిపోయాను.

సరే, దొంగాటకి పంటలేసుకున్నాం. సూర్యం దొంగయ్యాడు. ఉన్నవాళ్లలోకి నేనే కొంచెం చిన్నవాణ్ణి. అందుచేత నన్నే సూర్యం తరిమాడు. పరిగెడుతూ కంగారులో ఓ కప్పని తొక్కాను. బెదిరిపోయి నాలాగే గెంతుతున్న ఆ కప్ప నాకాళ్లకింద పడింది. ఆ కంగారులో వరండాలోకి పరిగెత్తాను. పొద్దున్న తినిపారేసిన అరిటిపండు తొక్క మీద కాలుపడింది; అది బోరిగిల్లా వుందేమో పడీపడ్డంలోటే కాలుజారి కిందపడ్డాను. తలకి, మోచేతికి దెబ్బలు తగిలాయి. అప్పుడే ఆఫీసునించి వస్తున్న మా నాన్నారు నన్నప్పుడు తీసుకెళ్లి పక్కమీద పడుకోపెట్టి సేవతీర్చిన తరువాత తాపీగా నేచెప్పిందంతా విని ఫక్కున నవ్వి, అన్నారు:—"చూశావా! అమ్మకి పెంకి సమాధానం చెప్పి, అమ్మ వద్దంటున్నా ఆటకి వెళ్ళినందుకు ప్రతిఫలం చూశావా! అమ్మమాటే వినుంటే నీకీతిప్పలే లేకపోనుగదా" అని బుద్ధి చెప్పారు. తక్కిన పిల్లలంతా బొమ్మల్లా నిలబడిపోయారు.

అప్పట్నించి నేను అమ్మ చెప్పినట్లు విని బుద్ధిగా వుంటున్నాను.

సహాయసంపాదకులు: న్యాయపతి కామేశ్వరి బి.ఎ.,బి.టి.

ప్రచురణ :: 'బాల' ప్రారంభ సంచిక : ఆగస్టు, 1945

# పిల్లకోతి కిచకిచలు

> ## తొలిమాట
>
> జ్యోతి పేజీలు మీరు ఎంత గబ గబ తిరగేద్దా మనుకున్నా సా ధ్య ప డ కుం డా సాధ్య మైనన్ని సమ్మోహనాస్త్రాలు సంచిక నిండా గుప్పించాము. మోకాళ్లోతున జోకులు, కార్టూనులు, కథా చిత్రాలు మీకు అడుగడుగునా తగుల్తాయి; జాగ్రత్తగా చూసుకుంటూ పోవాలి.
>
> ఇది దాదాపు ఒక ప్రత్యేక సంచికగా తయారు కావడంలో ఆరుద్ర గారు చాలా తోడ్పడ్డారు. కూనలమ్మ పదాలు (20వ పేజీ) ఒక ముఖ్యాకర్షణ. నాల్గో మజిలీ (28) అలివేలు అంతరంగంలోని మధుర తరంగం. మశకాయనం (41) కుటుంబరావు గారి తీవ్ర పరిశోధనా ఫలితం. కనక-వీణ (59) గద్యకు పరమావధి. ఇతర విశేషాలకు పేజీ త్రిప్పండి.
>
> అదీ విషయము. అన్నట్టు రానున్న (ఏప్రిల్) సంచిక నిఝంగా ప్రత్యేక సంచిక. ఉగాదికే వస్తుంది. ఇంకా బోల్డు పేజీలూ అవీ వుంటాయి. వెల మామూలే.
>
> పోతే, మీ వైఖరి చూడగా జ్యోతికి మీరింకా చందా కట్టనట్టు కనబడుతుంది. మా వూహని అర్జెంటుగా అపోహ చెయ్యండి.

గడియారం స్తంభం సెంటరు – బాపట్ల.

స్కూల్లో చదువుకునే రోజులవి.

సాయంత్రాలలో పేము పుల్లలతో చేసిన స్టూలు మీద పెద్ద ఇత్తడి పళ్లెంలో అరటి ఆకులు పరిచి వాటిలో పలురకాల చిరుతిళ్లు అందంగా సర్ది అమ్ముతుండేవాడు ఈరాసామి. అందులో ముఖ్యమైనవి మిరపకాయ బజ్జీలు. అవి అలాంటిలాంటివి కావు. గింజలు తీయని ఘాటు గుంటూరు చిన్న పచ్చిమిరపకాయలలో వాము దట్టంగా దట్టించి చేసినవి. అంతేనా అంటే ఇంకా ఉంది – వాటిని మధ్యకు కోసి సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలను కూరి, నిమ్మకాయ పిండి ఇచ్చేవాడు. బేడకి నాలుగు. రొప్పుతూ రోజుతూ నాలుగు తినడానికి అరగంట పట్టేది. మధ్య మధ్యలో ఆ దెబ్బకు తట్టుకోడాని గోలీ సోడాలు తాగడం. ఆ తర్వాత మరమరాలు ప్లస్ పప్పులతో గరం మసాలా తినడం – అయినా కళ్లమ్మట నీళ్లు తప్పవు. అయితే ఏం? అ మజాయే వేరు! పెద్దెదిగిన తర్వాత కూడా శెలవలకు వెళ్లినప్పుడు ఆ సెంటర్లో అవి తినడం ఓ మరపురాని అనుభూతి!

'జ్యోతి' మలి సంచిక పూర్తి చేశాక గుర్తొచ్చిన జ్ఞాపకం ఇది! ఇప్పటికీ ఆ సంచిక మరోసారి చూస్తే ఆ అనుభూతి పునరావృతమౌతుంది మరి! అందుక్కారణాలు మలి సంచిక 'తొలిమాట'లోనే స్థూలంగా దొరుకుతాయి. పేజీలు గబగబా తిరగేయకుండా సమ్మోహనాస్త్రాల్ని గుప్పించామన్నా, అందులో చాలా వరకూ సిటీ బస్‌లో ఒకటి రెండు స్టాపుల్లో పూర్తయ్యేవే ఎక్కువ. అందుకే ఆనాటి కుర్రకారులు ఎగబడి కొని చదివేవారు. మిగతావి తీరిగ్గా రాత్రిపూట టెక్స్ట్‌బుక్‌లో పెట్టుకుని సీరియస్‌గా చదువుకునేవారు. పెద్దలు 'మా వాడు ఎంత బాగా చదువుకుంటున్నాడో' అని సంతోషించేవాళ్లు! ఇవన్నీ ఢిల్లీ ఫటా ఫట్‌లలా పేలిపోయేవి. ఆహ్లాదాన్నీ, ఆలోచనల్నీ పంచేవి. అదీ జ్యోతివాడు మిగతా పత్రికలకు భిన్నంగా చేసిన మాజిక్! దీన్నే కాబోలు సుక్ష్మంలో మోక్షం అని అంటారు. ఈ మూల సూత్రం ఆ తర్వాతి కాలంలో చాలా పత్రికలకు అంతస్సూత్రమయింది. కానీ ఆరోగ్యకరంగా కాక నెల రోజుల క్రిందటి చద్దన్నం లాంటి శీర్షికలను ఆంగ్ల పత్రికల నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో ప్రచురిస్తూ చౌకబారు విషయాలతో వెలువడ్డాయి. మూల సూత్రం గట్టిది కాబట్టి వాటికి విజయం లభించింది.

ఈ రెంటికీ సారూప్యం ఏమంటే అన్ని సినిమాలూ చెడు నశిస్తుంది – మంచి గెలుస్తుందనే చెబుతాయి గదా! చెడు మోతాదు మించినవి చెడ్డవి, మోతాదు మించనివి మంచివి అని కదా విజ్ఞులు చెబ్తారు. ఏది ఎక్కువ చెడు, ఏది తక్కువ చెడు అన్నది ఎవరికి వారు బేరీజు వేసుకోవాల్సిందే! అదీ సంగతి!

ఇక ఈ సంచికలోని మల్లాదివారి 'కనక–వీణ' చదువుతుంటే పదాలు, వాక్యాలు మృదుమధురమంజుల వీణా నాదంలా చెవుల తుప్పు వదిలిస్తాయి. చదవండి మీరూ కాదనలేరు మరి!

(మరికొన్ని కిచకిచలు వచ్చే సంచికలో)



## క్షామాకలాపం-

రామారావుగారింటి గుమ్మంలో

సంభాషణ :—

మగవారు :—

"వెళ్ళొస్తాం రామారావుగారూ !"

"ఉంటానండి సుబ్బారావుగారూ !"

ఆడవారు :.

"వెళ్ళొస్తాం సుబ్బాయమ్మగారూ !"

"ఉంటానండి జానికమ్మగారూ !"

"అప్పుడప్పుడు మా యింటి కొస్తూ వుండండి."

"తప్పకుండాను. మీరు వేరే చెప్పాలా?"

"ఇహ వస్తానండి. బాగా పొద్దోయింది. ఇంకా వంట చేసుకోవాలి ఇంటికిపోయి."

'మీరుకూడా అప్పుడప్పుడు వస్తూ వుండండి జానికమ్మగారూ !"

"అలాగేనండి. ఇహ వెళ్ళొస్తాను."

"ఈసారి వచ్చేప్పుడు మీ సరళనికూడా తీసుకురండి. చూసి చాలా రోజులైంది."

"అలాగే. ఇవాళే తీసుకొచ్చే దాన్నిగాని, తలనొప్పిగా వుందంటూ పడుకుంది."

"ఈసారి తప్పకుండా తీసుకురావాలి సుమండీ."

"అలాగే. ఇహ వెడతానండి. అలప్యమైతే ఆయన మళ్ళీ కేక వేస్తారు. అన్నట్టు మీ అబ్బాయి కెక్కడన్నా పుద్యోగమైందా ?"

"ఏదండీ ! ఇంకా చూస్తున్నాడు. ఎవర్ని అడిగినా ఖాళీలు లేవనే మాట."

"నెమ్మదిగా దొరుకుతుంది లెండి. కుర్రాడు బుద్ధిమంతుడు, తెలివైనవాడు. ఆ .. వస్తున్నా . ఇహ వస్తానండి."

"అప్పుడప్పుడు వస్తూవుండండి."

"అలాగే. అబ్బాయి కేమన్నా సంబంధాలొస్తున్నాయా సుబ్బాయమ్మగారూ !"

"ఏవో వస్తున్నాయి గానీండి ..."

"మా సరళకి చూస్తున్నాంగాని ఏదీ నచ్చటల్లేదు. ఒహటుంటే ఒహటుండదు. ఇహ వస్తానండి...."

"ఉంటానండి జానికమ్మగారూ ! ఈసారి మీ సరళని తప్పకుండా తీసుకురండి."

"ఇవాళే తీసుకొచ్చేదాన్నిగాని...ఆ... వచ్చె వచ్చే... వెడతానండి. ఈసారి మీరూ, అన్నగారూ మా యింటికి భోజనానికి రావాలి."

"భోజనాని కేం భాగ్యంలెండి. అన్నట్టు సరళకి పద్దెనిమిదోయేడు వెళ్ళిందా ?"

"అబ్బే. పద్దెనిమిది వెళ్ళడండీ. ఇంకా పదిహేడు వెళ్ళిందే."

"ఈసారి తప్పకుండా తీసుకురండి. చూసి చాలా రోజులైంది."

"అలాగేనండి. ఇహ వస్తాను. ఇంకా వంట చేసుకోవాలి పోయి. ఏమిటో వంటింది చాలు కుదరటమంటే మాటలా !..,"

"మరేనండి. ఈ కాలంలో..."

[శేషం ! ఇది అనంతం !]

# కనక-వర్షం

-రెడ్డి రాణ్మహేంద్రవరము

గోదావరి తల్లి,-చల్లగా కమ్ముకుని,-

పచ్చని చూపు చూడగా,- ఆ కేదారంలో

వేసి వేగుని పడుచుదనం, పరువూ

మర్యాదా ముక్కారు పైరుగా,-పండుతూన్నది:

అది,- ఏనాడో పల్లె,- ఎన్నడో పట్టణమైనది:

ఉన్నంతలో నగరమైనది: మృకండు పుత్రుక్షేత్రం-

## మల్లాది రామకృష్ణశాస్త్రి

# హాస్యాంతం



హాస్యమంటే ఇది అని కొందరు....
హాస్యమంటే ఇదా అని కొందరు....
హాస్యమంటే ఇదే అని కొందరు.....

అందరూ మెచ్చేలా సరికొత్త పంథాలో తనకెవ్వరూ సరిలేరనిపించే విధంగా తెలుగునాట హాస్యాన్ని మలిచిన అపురూప హాస్యశిల్పి ముళ్లపూడి వెంకటరమణ.

హాస్యం అలరించే విధాలు పలు రకాలు. పిల్లగాలిలా హాయిగా తాకొచ్చు. మృదువుగా గిలిగింతలు పెట్టొచ్చు. స్థిమితపడనీకుండా వళ్లంతా కుదిపేయొచ్చు. హాస్యాన్ని నటనలో చేతలతో ఒప్పించినట్లు కాగితంపై మాటలతో ఒప్పించే ప్రతిభ అరుదైనది. తెలుగునాట హాస్యంతో మెప్పించి ఒప్పించగల రచయితలు అరుదు కావడం సాధారణ విశేషమే! వారి పేర్లు ఇక్కడ ప్రత్యేకంగా చెప్పడంలేదు. కానీ – తన హాస్య రచనలతో నాటి పాఠకుల్ని – నేటి యువతని బార్స్ కంటే – ఎక్కువగా ఆకర్షించిన ఒకే ఒక్కరు రమణ–బాపు. రాత–గీతల అనుబంధం ఆ ఇద్దర్నీ ‘ఒకరు’ చేసింది. వారి హాస్యం గిలిగింతల కిక్ ఇచ్చేది. మధురంగా మత్తు గొలిపేది. ఆ జంట హాస్యానికీ ఒకే ఒక్కరు.

సినీమాయలో బుద్ధిమంతుడు. మనోగతానికి సినీగతంగా అందాలరాముడు. సంపూర్ణ రామాయణానికి జగదభిరాముడు. సీతాకళ్యాణానికి విశిష్టుడు. ఆంధ్రపత్రికలో సినీ సింహాసనానికి విక్రమార్కుడు. ఆంధ్రప్రభలో రాజకీయ బేతాళుడికీ విక్రమార్కుడు. జ్యోతికి వెలుగిచ్చిన ఉదయభానుడు.

మేమభిమానించే సాహితీపరులెందరో ఉన్నారు. ఆరాధించే అతికొద్దిమందిలో బాపు–రమణలు ఒక్కరు (ఇద్దరు?). చదువుకునే రోజుల్లో వారి రచనలున్నాయని పత్రికల కోసం తహతహలాడేవాళ్లం. చదివి పరవశించి ఊరుకోలేక మిత్రులతో పంచుకునేవాళ్లం. ఋణానుబంధంతో బుడుగు చిచ్చరపిడుగుని మా పిల్లలకి పరిచయం చేశాం. మా పిల్లల పిల్లలతో కూడా ఆనందంగా పంచుకుంటున్నాం. నిన్నటితో రమణకి ఋణానుబంధం తీరిపోయింది.

పండుటాకులు రాలిపోవడం ప్రకృతి సహజం. సాహితీపరులు భౌతికంగా మనమధ్య లేకపోయినా తమ రచనల ద్వారా చిరంజీవులు. ఐతే రమణది నిత్య వసంత ప్రతిభ.

పండుటాకుగానే ఇటీవల తెలుగు పాఠక లోకాన్ని ఉర్రూతలూగించిన కోతికొమ్మచ్చి కథనం – వారి ఊటకల మొక తీనీటి ఊటబావి అని ఋజువు చేసింది. ఆ బావి మూతపడితే – తీనీటి సాంగత్యమెలా అన్న ఆవేదన సహజం. ఆత్మీయుని కోల్పోయిన ఆవేదన అందరికీ అపారమైనా – అర్ధరమణీశ్వరుడైన బాపు దు:ఖసముద్రంలో అదొక నీటిబొట్టు.

రమణ జీవితం భగవద్గీత అంత క్లిష్టం, విశిష్టం. దాన్ని వ్యాఖ్యానించడం ఇతరులకి అసాధ్యం. అది తెలిసే వారు కోతికొమ్మచ్చిని స్వీయచరిత్రగా వ్రాసారు. అది చదవడం తెలుగువారి కర్తవ్యం.

మరణమెప్పుడూ విషాదాంతమే! హాస్యానికి మారుపేరు కావడంవల్ల రమణాంతం హాస్యాంతం!

– వసుంధర

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.